

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 05, జూలై 2025 పేజీలు - 8


# లక్కీ డ్రాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురు కేటుగాళ్ల అరెస్టు

- 6,55,500 నగదు స్వాధీనం
- స్కూటీ, పల్సర్ బైక్ స్వాధీనం
- 70 లక్షల సొత్తు, కీలక డాక్యుమెంట్లు స్వాధీనం





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆర్కె ఎంటర్‌ప్రైజెస్ పేరుతో అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని లక్కీ డ్రాల పేరుతో బ్రోచర్లను చూపుతూ ఖరీదైన వస్తువులు ఇస్తాం అంటూ మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నలగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ డి.ఎస్.పి ఆధ్వర్యంలో ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్‌లో ఆర్.కె.ఎంటర్‌ప్రైజెస్ మల్టీ లెవెల్ సంస్థను కొమ్ము రమేష్, కొమ్ము కోటేశ్వరరావు, బచ్చల కూరి శ్రీనులు స్థాపించి నెలకు 1000 చొప్పున 15 నెలలపాటు కడితే ప్రతి నెల లక్కీ డ్రా తీసి డ్రాలో వచ్చిన పదిమందికి విలువైన వస్తువులు ఇస్తామని ఆశ చూపి 15 నెలలో డ్రాలో రాకున్నా చివరికి కఠిన మొత్తాన్ని అంతా విలువ చేసి వస్తువులు లేదా కట్టిన మొత్తం తిరిగి ఇస్తామని ప్రచారం చేస్తూ ఎంపిక చేసుకున్న ఏజెంట్లకు కమిషన్ ఆశ చూపి అమాయక ప్రజలను చేర్పిస్తూ ఎక్కువ మందిని జాయిన్ చేస్తే ఎక్కువ కమిషన్ ఇస్తామని ఏజెంట్లకు ఆశ చూపి ఎక్కువ మందిని సభ్యులు చేరే విధంగా ప్రతినెల డ్రాలో ఆకర్షణ మైనా బ్రోచర్లతో జనాలను మోసం చేస్తూ 2143 మంది జాయిన్ చేసి ఒక కోటి 85 లక్షల 79 వేల రూపాయలను సొమ్ము చేసుకున్నారు. సుమారు 50 లక్షల రూపాయలతో కట్టిన సభ్యులను నమ్మించడం కోసం లక్కీ డ్రా గిఫ్ట్ రూపంలో కొన్నవి చూపిస్తూ, స్కీమ్ కట్టిన వారికి గిఫ్టులు ఇవ్వక సమయానికి డబ్బులు ఇవ్వకపోవడం తో ఫోన్లు స్విచ్ ఆఫ్ చేస్తూ బాధితులకు దొరకకుండా తిరుగుతున్నరు. మోసపోయాం అని తెలుసుకున్న బాధితులు మిర్యాలగూడ ఒకటో పట్టణంలో ఫిర్యాదు చేశారు. మిగతా 3లో

# గుట్ట ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## అనధికారిక గైర్హాజరైన ఇద్దరు సిబ్బంది పై కలెక్టర్ సీరియస్, షోకాజ్ నోటీసులు జారీ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వివిధ వ్యాధులతో వచ్చే పేషెంట్లకు ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఫార్మసీ, ఎమర్జెన్సీ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి లోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది రెగ్యులర్‌గా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓపి రిజిస్టర్‌ని చెక్ చేశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి ఎంత మంది రోగులు వస్తున్నారని ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందుబా టులో ఉండి.. వైద్యం కోసం వచ్చిన వారికి సకాలంలో స్పందించి వైద్యం అందించాలని అన్నారు. ఆసుపత్రికి ఎంత మంది గర్భిణి స్త్రీలు వస్తున్నారని, ఎంత మంది చెకప్ చేసుకుంటున్నారని, వాళ్ళకి ట్రీట్మెంట్ సరిగా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఫార్మసీలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ సుగుణ రాజు అనధికారిక గైర్హాజరు కారణంగా షోకాజ్ నోటీస్ జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ

*భువనగిరి జిల్లా బ్యూరో*

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి విద్యనభ్యసించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ శివారులోని మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో టీచర్స్, లెక్చరర్స్, సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు సాయంత్రం అందించే స్నాక్స్ ని పరిశీలించారు. హాస్టల్ కిచెన్‌ను తనికి చేసి నూతన మెనూ ప్రకారం విద్యార్థులకి భోజనం పెడుతున్నారా లేదా అని హాస్టల్ వార్డెన్‌ని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలన్నారు. కిచెన్‌లో నిల్వ ఉన్న కూరగాయలను వెంటనే తీసివేసి, కూరగాయలు ఎప్పటికపుడు తాజాగా తెచ్చి వండాలని అన్నారు. పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయా లేవా అని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని చెపుతూ ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులకు తెలియజేస్తూ అడ్మిషన్‌లు పెరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

# రోశయ్య జయంతి వేడుకలు

## జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



*నల్గొండ జిల్లా బ్యూరో*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా పని చెయ్యడం తో పాటు ఆయన రాజకీయ జీవితంలో ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన సేవల గురించి కొనియాడాడు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాస్,డి.సి.ఆర్.బి సీఐ శ్రీను,ఆర్.ఐ సంతోష్,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం

నందికొండ, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను శుక్రవారం కేంద్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం పర్యవేక్షణ నిర్వహణ బృందం సభ్యులు సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామును సందర్శించారు. అనంతరం బుద్ధ వనమును సందర్శించిన ఈ బృందం బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలు ఘటించారు. ఆపైన బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, స్థూప వనాలను సందర్శించి మహాస్తుపంలోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు గడిపారు. ధ్యాన మందిరంలోని బుద్ధ భగవానుని వద్ద బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన ఈ బృందం చే బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు ఈ బృందంలో నావెల్ ప్రకాష్ అభిషేక్ విశ్వాన్ బిపి యాదవ్, సలీం కుమార్, పిఆర్‌సలీమాన్, డిపిఎం మోహన్ రెడ్డి, రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



సూర్య




# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన కమతం రేణుక, యాదమ్మలకు శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాన్ని గ్రామ కార్యదర్శి నాగరాజుతో కలిసి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షులు కమతం జగదీశ్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త నాగరాజు, మాజీ వార్డు సభ్యులు పోల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు కంచర్ల జానారెడ్డి, బైరవోని వెంకన్న పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శివాలయం దుకాణాల సముదాయం ముందు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి . విద్యుత్ తీగలు చెట్టుకు తగలడంతో వర్షాకాలం కావడంతో వర్షం పడినప్పుడల్లా తీగలు ఒకదానికొకటి ఆనుకొని ప్రమాదకరంగా ఉన్నాయని, వర్షం, ఈదురు గాలులు వర్షం వచ్చినప్పుడు స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చెట్టు కొమ్మలని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# మొక్కలు నాటిన జిల్లా పశు వైద్య పశు సమర్ధక అధికారి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణం ఏరియా పశువైద్య శాల ప్రాంగణం లో జిల్లా పశువైద్య, పశు సంవర్ధక అధికారి డాక్టర్ దాచేపల్లి శ్రీనివాసరావు శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అయినందున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ముఖ్యంగా పశువైద్యశాలలో చక్కటి వాతావరణం కోసం మొక్కలు నాటి పెంచాలన్నారు.మనం మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అక్కడ నివసించే మన ఆరోగ్యం బాగుంటుందని, పని చేసే పరిసర ప్రాంగణం ఎంత ఆహ్లాదకరంగా ఉంటే అంత చక్కగా సేవలు అందిస్తామని, వైద్య సేవలకోసం వచ్చిన పశుపోషకులు, జంతు ప్రేమికులు సైతం వైద్యశాలలో వారున్నంత వరకు ప్రశాంతంగా ఉంటారన్నారు. అనంతరం కోదాడ పట్టణ ఏరియా పశువైద్యశాలలో పిచ్చి మొక్కలను తొలగించారు. మొక్కలు నాటే కార్యక్రమములో డా పి.పెంటయ్య అసిస్టెంట్ డైరెక్టర్, సిబ్బంది అఖిల్, చంద్రకళ మరియు కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ

**భువనగిరి జిల్లా బ్యూరో**

సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ



వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ప్రతి వార్డులో దోమల నివారణకై స్ప్రే

**భువనగిరి జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 33వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది. వార్డు వార్డులో అనగా వార్డు నెం. 4, 7, 9, 14, 18, 22లలో యందు తడి చెప్తా అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది. ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం, నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటు వంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది.దోమల



నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు, ఇతర పరిసరాలలో ఉన్నటు వంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది. కమర్షియల్ అసెస్మెంట్ కలిగి యుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించి అటు గుర్తించిన వాటికి వెంటనే జరుగుతున్నది. అదేవిధంగా భువన్ సర్వే కార్యక్రమంలో భాగంగా అండర్ అస్సెస్డ్ వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్ సాటిలైట్ యాప్ ద్వారా ఆన్‌లైన్ చేయొచ్చు పన్నులు విధించడం జరుగుతుంది. అదేవిధంగా పట్టణంలోని పది హొటల్స్ యందు సందర్శించి హొటల్లోని వంటగదిని పరిశీలించడం జరిగింది. అంతేకాకుండా హొటల్స్ యందు శుభ్రత పాటించే విధంగా చూడాలని సూచించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో అధికారులు వార్డు ఆదికారులు, శానిటరి ఇన్స్‌పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

## బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుద్యోగులకు హామీ ఇచ్చిన యూత్ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యూత్ డిక్లరేషన్‌ను అమలు చేస్తాం అని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెల 4000/- వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా జాబ్ క్యాలెండర్ జాడే లేదని నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని కుటుంబాలకు దూరంగా ఉంటూ, రాత్రి పగలూ తేడా లేకుండా గ్రంథాలయాల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్న నిరుద్యోగుల గోస కాంగ్రెస్ సర్కారుకు పట్టడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీపై ఆశలు పెట్టుకుని ఓట్లు వేసిన యువత నేడు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించి,ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలనీ లేనియెడల రాబోయే రోజుల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అండగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఓడిగె స్వామి, బీజేవైఎం నాయకులు పెరుమాళ్ల రాము, దోటి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఎలికట్టే గ్రామానికి చెందిన జక్కలి మత్స్య గిరి (22) కొద్ది రోజుల నుండి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. శుక్రవారం ఉదయం తన పొలం వద్ద బర్రెలను కట్టేసి రావడానికి వెళ్లి కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గ మధ్యంలో చనిపోయినాడు అని మృతుని భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి కుమార్ తెలిపారు.

### పరంపర వైద్య మహా సంఘం

# రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా పండిట్ శ్రీనివాస్ గురూజీ



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పరంపర వైద్య మహా సంఘం రాష్ట్ర కార్య నిర్వాహణ కార్యదర్శిగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు భోది ధర్మ ఆయుర్వేదిక్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ గురూజీని నియమించినట్లు పరంపర వైద్య మహా సంఘం అధ్యక్షులు సజ్జన రమేష్ ప్రకటించారు. శుక్రవారం యాదగిరి గుట్టలో జరిగిన పారంపర్య వైద్య మహా సంఘం రాష్ట్ర సమావేశంలో ఈ మేరకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పండిట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన అధ్యక్షులు సజ్జన రమేష్, అధ్యక్షులు మహర్షి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామంచి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి బాధ్యతను తనకు ఇచ్చినందుకు సంఘం యొక్క కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతూ సంఘం యొక్క గౌరవాన్ని పెంచుతూ చట్టబద్ధత కోసం అనేక కార్యక్రమాలు అందరి సహకారంతో చేస్తానని సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధి కారి దుర్గా దేవి, కార్యవర్గ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా బెల్లం పట్టివేత

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని వేంకెపల్లి తండా సమీపంలో నాటు సారా తయారు చేసి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ కృష్ణారెడ్డి వేంకెపల్లి తండా నందు జటావాత్ ధశరద పొలం వద్ద 3 లీటర్ల నాటు సారా, 9 బస్తాలలో సుమారు 2 క్వింటాళ్ల బెల్లం మరియు 10 కిలోల పటిక స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ రెడ్డి, వహీద్ తదితరులు ఉన్నారు.



# ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురు కేటుగాళ్ల అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నమ్మదగిన సమాచారం మేరకు ఈదులగూడ చౌరస్తా వద్ద బైక్ పై వెళుతున్నగా నిందితులను అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. వారి వద్ద నుండి 6,55000 వేల నగదు రెండు ఓపెన్ ప్లాట్ల దస్తా వీధులు రెండు టూ వీలర్లు వాషింగ్ మిషన్, లాప్ టాప్, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఎటువంటి మల్టీ లెవెల్ లక్కీ డ్రాల పేరిట ఏర్పాటు సంస్థల్లో సభ్యులుగా చేరి మోసపోరాదని పూర్తిగా మోసపూరితమైనవి ఉంటాయని, ఇట్టి సంస్థలు మోసపూరితమైనవి ఉంటాయని ప్రజలు సొమ్ముతో ఏజెంట్లు సబ్ ఏజెంట్లను ఏర్పాటు చేసి కమిషన్ పేరు మీద డబ్బులు ఖర్చు చేసి చివరగా బోర్డు తిప్పేసి ప్రజలు మోసం చేస్తూ ఉంటారన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో ఎవరైనా స్కీములు పెడితే సమాచారంను పోలీసులకు తెలియజేయాలని ఇటువంటి సంస్థలు ఏజెంట్లుగా చేరిన నేరస్తులు అవుతారని వారన్నారు రిజిస్టర్ చిట్టి సంస్థలను మాత్రమే నమ్మాలని ప్రజలు ఎటువంటి స్కీములను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో కేసును చేదించిన సీఐ మోతిరామ్, ఎస్సై సైదిరెడ్డి కానిస్టేబుల్ శ్రీను, నరసింహ, సైదులు,వీరబాబు, తమ్మియుద్దిన్,సైదులు, ప్రసాదులను, ఎస్పీ అభినందించారు.

# మెప్మా రిసోర్స్ రివ్యూ మీటింగ్





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మెప్మా రిసోర్స్ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యంగా ఈ ఎజెండా కార్యక్రమాల మీద రిపీట్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ డిసెంబర్ లోపల పూర్తి చేయాలి మెప్మా రిసోర్స్ పర్సన్ సమయపాలన తప్పకుండా పాటించాలి. వార్డుల తప్పకుండా ఎస్ఎల్ఎఫ్, ఎస్‌హెచ్‌జి సమావేశాలు నిర్వహిం చాలి వార్డులలో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం పూర్తిగా ఆర్పీలు భాగస్వాములు కావాలి 100 డేస్ ప్రోగ్రాంలో మహిళా సంఘాలను స్ట్రీట్ వెండర్స్, వికలాంగ సంఘాలు ఏర్పాటు చేయాలి. డోర్ టు డోర్ తడి చెత్త పొడి చెత్త కార్యక్రమం నిర్వహించాలి. మహిళా సంఘాలు ప్రతి సంవత్సరం పూర్తిగా ఆడిట్ నిర్వహించాలి. మహిళ శక్తి రుణాలు తీసుకొని స్వయం ఉపాధి కింద మంచి ఇండస్ట్రీగా ఎదగాలని స్త్రీ నిధి రెండున్నర కోట్లు ఎన్‌పిఏ మొండిబకాయలను అర్జెంటుగా రికవరీ చేయించాలి అని కోరారు. స్త్రీ నిధి కింద ఈ సంవత్సరం 8 కోట్ల రుణాలు ఇవ్వాలని కోరినారు. మహిళా సంఘాల ద్వారా అను మహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో పూర్తి భాగస్వాములుగా కావాలని కోరారు. మెప్మా ఆర్పీలు ఇప్పటినుండి సమాచారం లేకుండా సమావేశాలకు గైర్హాజర్ అయితే ఉపేక్షించేది లేదన్నారు మెప్మా అర్పిలందరూ కొత్త కమిషన్‌ని శాలువా బొకేస్‌తో దూదిపాల కళావతి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, స్త్రీ నిధి ఆర్ఎంబి, శ్రీలేఖ, మున్సిపల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్వేత, స్త్రీ నిధి మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ మల్లేశ్వరి, ఉమా, మెప్మా టిఎంసి పి.బక్కయ్య, మెప్మా సీఈఓ వెంకటేశ్వర్లు, జి.మెప్మా ఆర్పీలు కళావతి, చంద్రకళ, సరిత,నాగమణి, షాజహా తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌కు సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల తాసిల్దార్‌కి జులై 9న జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రియేటివ్ మండల కన్వీనర్ దయానందు సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్ గారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడెలను రద్దు చేయాలని అదే విధంగా కార్మికులు కర్షకులు ఇంత అనేక రకాలైనటువంటి ఔట్సోర్సింగ్ కార్మికులు అన్ని రంగాల్లో పనిచేసేటువంటి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.

# నూతన వంగడాలతో అధిక దిగుబడులు సాధించాలి

### చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : నూతన వంగడాలతో అధిక దిగుబడులు సాధించాలనీ చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ రైతులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోనీ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఆహార భద్రత, పోషణ నిర్వహణ పథకం కింద కందులు, రాగులు చిరు సంచులు (మినీ కిట్లను) రైతులకు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పంట మార్పిడితో భూసారాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో రైతులకు కోసం వ్యవసాయం రంగంలో నిష్ణాతులైన నిపుణుల చేత ప్రతి వారం వారం రైతు వేదికల యందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సలహాలు, సూచనలు ఇస్తున్నారనీ తెలిపారు.ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుంభం చెన్నారెడ్డి, హైమద్, వ్యవసాయ శాఖ ఏడీఏ బి.వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారులు నరసింహ గౌడ్, యాదగిరి గౌడ్, షేక్ వహీద్, నికిల్, మౌనిక, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జడ్పీ సీఈఓ

రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా పరిషత్ సీఈఓ శోభరాణి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో భోజన వసతి, బోధన విధానం, లైబ్రరీ, వంట శాలను పరిశీలించి ఆహార నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సీజనల్ వ్యాధులు, పరిసరాల

## పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై సిహెచ్ఓ చరణ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని ఉండి అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబులుతాయని, వ్యాధి గ్రస్తులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాధిని వ్యాపింప చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహారం పదార్థాలు, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన, టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా వంటి రోగాలు సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసినవి త్రాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నెల్సన్, వీరమల్లు, సీతారాం రెడ్డి, హెచ్ఏలు రజనీ, సరస్వతీ, ఆశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచినపల్లి గ్రామానికి చెందిన యాట లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా లక్ష్మమ్మ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు ఆ కుటుంబానికి అండగా నిలిచి 54,000ల రూపా యలు, 2 క్వింటాల బియ్యం ఆర్థిక సహాయంగా శుక్రవారం అందజేశారు. గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కుటుంబాలకు చేయూత ఇవ్వడానికి ఎల్లప్పుడూ గ్రామస్తులమందరము మందుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురిగి రామచంద్రు, బోయిని మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## త్రాగు నీటి అవసరాలకోసం ఎడమ కాల్వకి నీటివిడదల



నందికొండ, మేజర్‌న్యూస్ : త్రాగు నీటి అవసరాల కోస నాగార్జునసాగర్ ఎడమకలవకు 1000 క్యూ కుల నీటిని విడుదల చేసిన నాగార్జునసాగర్ డ్యాం ఎగ్జిక్యూ టివ్ ఇంజినీర్ కృష్ణయ్య తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఈ మల్లికార్జున్ ఆదేశాల మేరకు 1000 క్యూసెక్కుల నీరు పాలేరు రిజర్వాయర్ పరిధిలోని త్రాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేసినట్లు క్రేమేపి 3000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు ఈ నీటిని త్రాగు నీటి అవసరాల కోరకు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియచేశారు. వీరితో పాటు నీటిపారుదల శాఖ సిబంది పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ దావకానను పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ




చింతపల్లి, మేజర్‌న్యూస్ : శుక్రవారం చింతపల్లి ప్రభుత్వ దావకానను దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పరిశీలించి, ఆశా డే మీటింగ్లో భాగంగా ఏఎన్ఎం, ఏంఎల్‌హెచ్‌పీల పర్ఫామెన్స్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. డాక్టర్ శ్రీదేవి, డాక్టర్. ఇక్బాల్, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు ఉన్నారు.

### ఆర్‌అండ్‌బి అధికారులు కాంట్రాక్టుల నిర్లక్ష్యంతో

## వృద్ధ దంపతుల నిర్బంధం....?

### - పక్షం రోజులుగా బయటికి వెళ్లలేక అవస్థలు..!



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోనీ చండూరు రోడ్డుకు గత కొన్ని రోజులుగా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్ వెడల్పులో బాగంగా సైడ్ భాగం తవ్వారు. కానీ ఇళ్లలోకి వెళ్ళడానికి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ మార్గం లేకుండా చేశారని వృద్ధ దంపతులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టుల నిర్లక్ష్యంతో 15 రోజులుగా మేము ఎక్కడికి వెళ్లలేక ఇంట్లోనే నిర్బంధం అయ్యామని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులు,కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం కోసం సైడు తొవ్వి కనీసం పోవడానికి మార్గం లేకుండా బయటికి వెళ్ళడానికి వీలు లేకుండా చేశారని వాపోతున్నారు. రోడ్ కాంట్రాక్టర్ సూపర్‌వైజర్‌ని అడిగామని ఒక రోజుల్లో పూర్తి క్లియర్ చేస్తామని సమాధానమిచ్చి వెళ్లిపోయారనీ చెబుతున్నారు. 15 రోజులుగా నడవలేని నిస్సాయ స్థితిలో ఉన్నామని మండిపడుతున్నారు. సుమారు 80 సంవత్సరాల వయసున్న మేము బయటికి వెళ్లడానికి వెళ్లలేక తోటి వారితో సహాయంతో పాలు, కూరగాయలు తెప్పించుకొని కాలం గడుపుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇంట్లోకి వెళ్ళడానికి మట్టిని పోయించి చదును చేయాలని వేడుకుంటున్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

### ఏఈఓ మహేష్

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని రైతులందరు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని చిమిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మట్టపల్లి మహేష్ తెలిపారు. శుక్రవారం కూచిపూడి తండ లోని గ్రామ పంచాయతి లో తండ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవడం వలన కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్యతో పాటు పీఎం కిసాన్, పంటలభీమా, సబ్సిడీ పథకాలు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు అన్ని పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హాజీ నాయక్, లక్య నాయక్ తండ రైతులు పాల్గొన్నారు.



## ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థి

### విద్యార్థిని సన్మానించిన పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్ రావు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మలక్‌పేట్ కార్వాన్ బాయ్స్ క్యాంపస్‌లో పదో తరగతి విద్యార్థి జి.రామకృష్ణారెడ్డి తండ్రి అనిమీ రెడ్డి జూన్ 25న ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఎగరవేశాడు. రాష్ట్రం నుండి 20 మంది విద్యార్థులు గత నెల 25న ఎవరెస్టు శిఖరాన్ని అధిరో హించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థి రామకృష్ణారెడ్డిని పాఠశాల ప్రిన్సిపల్, హైదరాబాద్ డిసిఓ కే.వెంకట్ రావు పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీవీ హరి కుమార్, డిప్యూటీ వార్డెన్ అజార్, ఫిజికల్ డైరెక్టర్ పి.హేమంత్ కుమార్, ఎం.సతీష్, హౌస్ మాస్టర్ డి.రాజ్ కుమార్, ఏ.రవి, శేఖర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

### రాజన్న నిర్ణయంతో పేదల కళ్ళలో ఆనందం

### ఇంటి స్థలం మంజూరు చేసిన తహసిల్దార్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భూమిలేని నిరుపేదలకు అండగా నిలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిరుపేదలకు ఇల్లు మంజూరు అయ్యాయి. మండలంలోని మేటిచందాపురం గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు ఇంటి స్థలం లేకపోవడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంటి స్థలం లేని లబ్ధిదారులకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలని స్థానిక తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ ని ఎమ్మెల్యే ఆదేశించారు. శుక్రవారం తాసిల్దార్ శ్రీనివాసులు మేడిచందాపురం గ్రామానికి వెళ్లి సర్వే చేయించి అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాన్ని అందజేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతగూడు కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో తమ కల నెరవేరిందని తమకు ఇంటి స్థలం కేటాయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వారు రుణపడి ఉంటామని వాళ్ళు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న రవి, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి వేడుకలు



నల్గొండ, మేజర్‌న్యూస్ : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి అమరుడైన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం దొడ్డి కొమరయ్య సర్కిల్‌లో గల కొమురయ్య విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, బిసిపి రాష్ట్ర కార్యదర్శి కే.పర్వతాలు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవులు మాట్లాడుతూ కడవెండి గ్రామంలో జరుగుతున్న అన్యాయాలకు ముఖ్యంగా దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శనీయమని వారు పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో ప్రచురించాల్సిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యోజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, మల్లెబోయిన సతీష్ యాదవ్, విరమళ్ళ నాగరాజుగౌడ్ గౌతమ్, గూడూరు నారాయణరెడ్డి, సైదులు, సంధ్యారాణి, కృష్ణ ఎండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** దొడ్డి కొమురయ్య మరణం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి




నాంది పలికిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయం లో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు.భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిపిన మహత్తర పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.నిజాం రజాకార్ల అండదండలతో భూస్వాములు, దొరలు,జాగీరుదారుల అరాచకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని నేడు కొంత మంది మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్, గుడిసె లక్ష్మీనారాయణ,రుద్రారపు పార్వతమ్మ,కడగంచి అండాలు,దేశబోయిన లింగస్వామి, వీరమళ్ళ చంద్రమౌళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**రాజపేట :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి సుధాకర్ ఆధ్వర్యంలో రాజపేట మండల కేంద్రంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు పాల్గొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సాగించిన పోరాటం అజరామమైందన్నారు. తెలంగాణ సమాజం ఆ మహనీయుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ కేంద్రంగా దొడ్డి కొమరయ్య స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు నెమిల మహేందర్ గౌడ్, బాల్ రెడ్డి, కురుమ సంఘం నేతలు కాకల్ల శ్రీకాంత్ ,పోసుగొండ బాబు, వివిధ కులసంగల నేతలు ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

**భువనగిరి జిల్లా బ్యూరో**




తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల అశోక్ మాట్లాడుతూ1944 భువనగిరి ఆంధ్ర మహాసభలో రావి నారాయణరెడ్డి పిలుపుతో కడవెండి గ్రామం అగ్నిశికగా మారిందని నిజాం నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని గుర్తు చేశారు. వెట్టి చాకిరి దౌర్జన్యాలకు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం సామాజిక న్యాయం కోసం కష్టానికి తగిన ఫలితం కోసం జరిగిన పోరాటంలో ముందుండి తుపాకుల తూటాలకు బలైన దొడ్డి కొమరయ్య చిరస్మరణీయులని కొనియాడారు. ఆయన అందించిన స్ఫూర్తితో పోరాటం ఉధృతంగా జరిగి విజయవంతంగా రాచరిక పాలన అంతమై హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైందని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో వారి చిత్రపటానికి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత సిపిఐ మండల మరియు పట్టణ కార్యదర్శులు దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్ నాయకులు కోర సామేలు పూలమాలలు సమర్పించిన వారిలో ఉన్నారు.

**దామరచర్ల :** తెలంగాణ చరిత్రలో జులై 4 అతి ముఖ్యమైన రోజు అని వీర



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి అంకురార్పణ జరిగిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం తెలంగాణ మొదటి సాయుధ రైతాంగ పోరాట యోధులు విప్లవ అగ్గి రవ్వ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి కార్యక్రమాన్ని దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ధూళిపాల ధనుంజయ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలోనే మహౌజ్వల ఘట్టంగా భాసిల్లిన వీర తెలంగాణ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరుడయిన రోజు అని గుర్తు చేశారు.కొమురయ్య అమరత్వానికి నేటితో 75ఏండ్లు నిండుతున్నాయని దొడ్డి కొమురయ్య యాది వీర తెలంగాణ పోరాట స్ఫూర్తి నేటి తరానికీ మార్గదర్శనమై నేడు మనం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దిక్సూచియై విరాజిల్లుతున్నవని అన్నారు. తొలుత నిజాంకు భూస్వాములకూ వ్యతిరేకంగా మొదలైన తెలంగాణ బిడ్డల పోరాటం అటు తర్వాత దొరలకు మద్దతుగా గ్రామాలలోకి దిగిన నెహ్రూ - పటేల్ సైన్యాలకు వ్యతిరేకంగా కూడా కొనసాగిందని పేర్కొన్నారు. బాంచన్ కాల్మొక్తా అంటూ బతికిన తెలంగాణ బిడ్డలు బరిసెలు, బందూకులూ చేతబట్టి దొరల రాజ్యం కూల్చడానికి ఉద్యమించడం జరిగిందని తెలిపారు. ఇంత చరిత్ర కలిగిన దొడ్డి కొమరయ్యను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, పోలేపల్లి వెంకయ్య, పాతకోటి వెంకటేశ్వర్లు కొమ్మరాజు వెంకట్ పరిక భరత్ మంద శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై.దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూర్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్య దర్శి అన్నెపు వెంకట్, మండల సహాయ కార్యదర్శి పుల్కరం మల్లేష్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులు గొలుసుల యాదగిరి, కడమంచి వీరస్వామి, సీనియర్ నాయకులు తాడూరు లక్ష్మీనర్సయ్య, అన్నెపు కిష్టయ్య పాల్గొన్నారు.

**మునుగోడు :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79



వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ యువ చైతన్య సమితి సభ్యులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, మండల అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, మాలిగ యాదయ్య, బండారు మహేష్, బిజిని పరమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 79




వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరుడై ఆయన చూపిన స్ఫూర్తితో ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈదుల బిక్షంరెడ్డి, జక్కల అంజయ్య, ఎరుకుల యాదయ్య, ఎండి నజీర్, మాధగోని నరసింహ, అల్వాల నరసింహ, లపంగి రవి తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాడి అమరుడైన తెలంగాణ



సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఎం పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో అమరువీరుల స్మారక భవనంలో నిర్వహించారు. కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగినరోజు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా జూలై 9వ తేఈన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, తురక వీరయ్య, చిన్న వీరమల్లు, పాశం వెంకటనారాయ, పాశం వీరబాబు, పంగా వెంకటి, ఇంటి తిరపయ్య, రామాల అనిల్, అబ్రహం, శిల్పా శ్రీను పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ



సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొమరయ్య చేసిన త్యాగం ఎనలేనిదన్నారు.కార్యక్రమంలో హుస్సేన్, కరుణాకర్, సత్తమ్మ, ఆనంద్, దేవయ్య, వెంకటేశ్వర్లు, మాలాంబి, కృష్ణమ్మ, మరియమ్మ, దుర్గమ్మ, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

సూర్య
05-07-2025 శనివారం

### సామాజిక న్యాయ సమరబేరి' కార్యక్రమానికి

# భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : హైద్రాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సామాజిక న్యాయ సమరభేరి కార్యక్రమానికి నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం నుండి భారీ ఎత్తున గ్రామ,మండల స్థాయి నాయకులు తరలి వెళ్లారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గ్రామశాఖ అధ్యక్షుల అభిప్రాయాలు తీసుకోవడం,వారిని కలిసి మాట్లాడడం అనేది గొప్ప విషయమని వారన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం సీట్లు సాధిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, మాజీ అధ్యక్షుడు జాల చిన్న సత్తయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కమతం జగదీశ్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కొత్త నాగరాజు, మహిళా అధ్యక్షురాలు మాదనబోయిన నాగమణి మండల నాయకులు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకుల సమ్మేళన కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి బయలుదేరుతున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి ఆధ్వర్యంలో కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరిన మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**నిడమనూరు :** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి నిడమనూరు మండల నాయకులు శుక్రవారం ఉదయం బయలుదేరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశానికి బయలుదేరిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, నాయకులు ఉన్నం సత్యనారాయణ, పీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివ మారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, పోలేరవి, రూపాని కృష్ణయ్య, మహమ్మద్ జానీ భాష, సిరిశాల యాదగిరి, పద్మనాభం, మర్రి మల్లయ్య, వెంకటేశ్వర్లు, మేరెడ్డి వెంకటరెడ్డి, కట్టా వెంకటరెడ్డి, శివ, సైదాచారి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

4హెచ్ఎన్ఆర్ 3 తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

**హుజూర్‌నగర్‌రూరల్ :** మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో శుక్రవారం తలపెట్టిన ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్‌ఖర్గే బహిరంగ సభకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతన్నలకు రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కు తుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు, బొడ్డు గోవింద రావు,చిన్నం శ్రీనివాస్, గంజి శివ, ముస్తఫా, మోహన్, యల్లయ్య పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి

బీబీనగర్,మేజర్,న్యూస్ః తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య సేవలు ఎప్పట్టికి మరువలేమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గొర్రెల మేకల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ్ రమేష్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురయ్య రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిని యోధుడు కొమురయ్య అని కొనియాడారు.తెలంగాణ ఉద్యమంలో బలహీన వర్గాల పాత్ర గొప్పదని,కొమురయ్య తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని అన్నారు.దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్



గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,గాదె నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు,కార్యదర్శి చింతల సుదర్శన్,నాయకులు అయేధ్య,పిట్టల అశోక్,గుంటిపల్లి లక్ష్మీనారాయణ,భువనగిరి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి,చీర ఐలయ్య,సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,తలబోయిన జంగయ్య యాదవ్,అమృతం శివకుమార్,గూదె శ్రీశైలం,పచ్చిమట్ల వంశీ గౌడ్,సోమారం శంకర్,మంచాల నరహరి,జక్కి నగేష్,నర్సింహ,రాజమల్లేష్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,రాపాక జంగయ్య,పొటంగారి శివ,రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** తెలంగాణ చైతన్యజాల్వ దొడ్డి కొమరయ్య అని బీసీ హక్కుల సాధన



సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొరలు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో నెలకొరిగిన తొలి అమరవీరుడు కొమరయ్య అన్నారు. కార్యక్రమంలో ఇంజమూరి మల్లయ్య, చికలరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, పరికే భరత్, వింజమూరు వెంకన్న, చందమల్ల నవీన్, ఎర్రమాద శేఖర్,మచ్చ సందీప్,సాహెబ్, నిగిడాల శేఖర్, బొమ్మ ఉపేందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షర్ల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్సిళ్ల పంపిణీ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని దాచారం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ పెన్షర్ల సంఘం మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జిలకర్రరామస్వామి ఆర్థిక సహకారంతో రూ.3500 విలువగల చూచిరాత కాఫీలు, పెన్సిళ్లు, బలపాలను ఎంపిడివో సోమ సుందర్‌రెడ్డి విద్యార్థులకు అందచేశారు.కార్యక్ర మంలో పాఠశాల ఇంఛార్జి హెచ్ ఎం యడవల్లి సత్యనారాయణరెడి, పెన్షనర్ల సంఘం సభ్యులు బండి బుద్ధారెడ్డి,ఉప్పుల లక్ష్మారెడ్డి, రంగారెడ్డి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటు అని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే హైదరాబాద్ వస్తున్న సందర్భంగా పోలీసులు పలువురు బిఆర్ఎస్ నాయకులను శుక్రవారం అరెస్టు చేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ హామీలు అమలు చేయడం చేతకాకనే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేస్తుందని, ఇది ప్రజాపాలన కాదు అరెస్టు, నిర్బంధాల పాలన అని,ప్రతి దానికి ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వం



మానుకోవాలన్నారు. రాజ్యాగం కల్పించిన హక్కులను హరించడమే అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలన్నారు. విద్యారంగానికి 15శాతం బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ఇంజమూరి రాజేష్, హుస్సేన్ ఉన్నారు.

# తడిపొడి చెత్త పై ప్రజలకు అవగాహన




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 33 వ రోజు మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి మున్సిపల్ అధికారులచే తడిపొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానంపై గురువారం మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డులో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా వార్డులలో నిరుపేద మహిళలను గుర్తించి ఎస్‌జిహెచ్ సంఘాలు ఏర్పాటు చేయుటకు సర్వే నిర్వహించి వార్డులకు ట్యాంకుల ద్వారా వాటర్ సరఫరాతో పాటు క్లోరిన్ టెస్టులు నిర్వహించడం జరిగింది. వీధి వ్యాపారుల సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు,వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసన్స్ కొరకు సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, ఆర్‌పిలు, ఎస్‌జీహెచ్ సభ్యులు, ఆశా వర్కర్లు, కార్యాలయ సిబ్బంది, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదప్రజలకు వరంలాటింది

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః సిఎం సహాయనిధి పథకం పేదప్రజలకు వరంలాంటిది మండల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరె డ్డి అన్నారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో శుక్రవారం మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన 2 లక్షల 10వేల విలువగ ల చెక్కులను ఆయన అందచేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గుండ్ల సత్యనారాయణ రెడ్డి, గుండ్ల ఆదిరెడ్డి, బచ్చలకూరి కృష్ణప్రసాద్, నట్టె నర్సింహారావు, గిరి, లబ్ధిదారులు నట్టె నవీన్ కుమార్, సునీత, సత్యనారాయ ణరెడ్డి,చెవ్వా సుజాత పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని నెమురగోముల గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ కార్యకర్త చాకలి బాలరాజు శుక్రవారం మృతి చెందారు.విషయం తెలిసి వెంటనే భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బాలరాజు పార్థివ దేహానికి నివాళర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారితో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,గాదె నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు,కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,సంకూరి నాగరాజుతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు బడ్జెట్ పెంచి ఇల్లు పూర్తి అయ్యేటట్లు చూడాలి

## సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇళ్లకు బడ్జెట్ పెంచి ఇల్లు నిర్మాణాలు పూర్తి అయ్యేటట్లు చూడాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు, ఎలగలగూడెం మాజీ సర్పంచ్ సురిగి చలపతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలం లోని ఎలగల గూడెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఈదులకంటి మంజుల శేఖర్ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ బడ్జెట్ ఇవ్వడం కారణంగా సిమెంట్, కంకర, స్టీల్, మేస్త్రి రేట్లు విపరీతంగా పెరిగాయని, దీంతో ఇల్లు పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయాలని గతంలో బేస్మెంట్ స్లాబ్ నిర్మాణం చేసుకున్న వాళ్లకు అవకాశం కల్పించి ఇండ్లు నిర్మించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్లు కట్కూరి లింగస్వామి, మంజుల, జి.సైదులు, ఉదయ్, శేఖర్, యాదయ్య, మేస్త్రి వెంకన్న కే వెంకన్న పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చ మద్దతు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కార్మిక రైతంగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఈ నెల 9న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారని దానిని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. వ్యవసాయాన్ని ప్రైవేట్ రంగాలకు అప్పచెప్పేందుకు అనేక కుట్రలు చేసిందని దానికి వ్యతిరేకంగా అన్ని రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశామని గుర్తు చేశారు. రైతుల ఆందోళనకు దిగివచ్చి మోడీ కొత్త రైతన్న చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు ప్రకటించి, దొంగ దారిన మళ్లీ అమలు చేసినందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ చట్టాలు అమలు కాకుండా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. పంటలకు కనీస మద్దతు ధర అందేలా చట్టం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీస వేతనం 6 వందలు ఇవ్వాలని, పని దినాలు పెంచాలని కోరారు. కార్మిక, కూలీల వ్యతిరేకంగా అమలు చేస్తున్న చట్టాలను నిరసనగా 9న సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారు దీనికి మద్దతు తెలిపారు. సమ్మెలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఈ ఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, తెలంగాణ రాష్ట్ర సంఘం జిల్లా ఆర్గనైజింగ్ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు రేమిడాల పరుశురాములు, బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, చౌగాని వెంకన్న, రామకృష్ణ, వాడపల్లి రమేష్, రవి నాయక్, భాషా పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే రోశయ్య జయంతిని మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో మునయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గారు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మోత్కూర్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని, ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య అన్నారు. శుక్రవారం మోత్కూర్ ఆర్యవైశ్య భవనంలో రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సోమయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆయన దక్కించుకున్నారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం అరుదైన గౌరవం ఇచ్చిందన్నారు. వివాద రహితుడుగా పేరుపొందిన రోశయ్య పేరును నేచర్ క్యూర్ ఆసుపత్రికి పెట్టడం సంతోషకర విషయం అన్నారు. ఆయన ఆశయ సాధనకు అనుగుణంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, బుస్స శ్రీనివాస్, కోశాధికారి బుక్క విశ్వనాథం, ప్రతినిధులు సోమ లింగయ్య, సోమ నర్సయ్య, మిట్టపల్లి నగేష్, గౌరు సత్యనారాయణ, గౌరు శ్రీనివాస్, బుస్స రవి, అనంతుల వెంకటేశ్వర్లు, మాశెట్టి వెంకన్న, బండారు రాజేంద్రప్రసాద్, దారం సురేష్, దామేర సోమయ్య, అల్లాడి సోమేశ్వర్, మురారిశెట్టి శ్రీధర్, రాంపాక శంకర్, పందిరి వెంకటేశ్వర్లు, ఇమ్మడి రమేష్, సోమ మనిదీప్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణంలో ఆర్థిక నిపుణుడు, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్ర గవర్నర్‌గా విశేష సేవలు అందించిన మహనీయుడు కీర్తి శేషులు కోణజేటి రోశయ్యకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి భవన్ నందు కోణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యకులు కర్నాటి రమేష్, మిల్లర్స్ ఆధ్యకులు గౌరు శ్రీనివాస్, యువజన అధ్యక్షులు గుండా నాగరాజు,జిల్లా సంఘం కోశాధికారి జయిని రాములు పట్టణ ప్రధాన కార్యదర్శి పాండురంగయ్య, ఆయిల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చలో సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లకుండా డివైఎఫ్ఐ నాయకులు అరెస్టు

మునుగోడు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా గురువారం సాయంత్రం అక్రమంగా డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి మునుగోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు కట్ట లింగస్వామి, మిరియాల భరత్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని కొట్లాడితే అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. మేమేమైనా రాజకీయ నాయకుల వ్యక్తిగత ఆస్తులు ఏమైనా అడుగుతున్నామని, మీరు ఎన్నికల్లో ప్రకటించిన హామీలను మాత్రమే నెరవేర్చాలని కోరుతున్నామని మండిపడ్డారు. ఎన్నికలలో ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీ ఉసేలేదని, నిరుద్యోగ భృతి 4000 రూపాయల మాటే లేదని, ఇంకా ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి యువతను ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని గుర్తు చేశారు.రాజీవ్ యువ వికాసం పథకం తో మరోసారి యువతను ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలను ఆపలేరని తాము ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా పోమని ఈ సమస్యలు నెరవేర్చే వరకు తమ పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ముందస్తు అరెస్టులు చేయడమే మీ ఏడవ గ్యారంటీయా అని ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి యాసరాని వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్, మండల నాయకులు పగిళ్ల యాదయ్య ఉన్నారు.

**చిట్యాల :** ప్రజా పాలన అని గొప్పలు చెప్పే ప్రభుత్వం యువజన, విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులను పోలీసులు తెల్లవారుజామున ఇండ్ల వద్దనుండి బలవంతంగా స్టేషన్‌కి తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు.ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ కాలాన్ని మరోసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తు చేస్తున్నట్లు వారు విమర్శించారు. చిట్యాల మండలంలోని డివైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ ఐ నాయకులు జిట్ట రమేష్, పంది నరేష్, వడ్డగాని మహేష్, బూరుగు గోపి,అవిశెట్టి కిరణ్‌లతో పాటు మరో ఇద్దరుని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

**మోత్కూరు :** విద్యార్థి నిరుద్యోగుల ఆందోళనను అర్ధరాత్రి అరెస్టులతో అణచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నం పట్ల విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం హైదరాబాదులో విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పోరాటానికి మద్దతుగా తరలి వెళ్లకుండా ముందస్తుగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తు నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. విద్యార్థి ఉద్యమాలే రాష్ట్రాన్ని విభజించాయని, ఇప్పుడు ఆ ఉద్యమాన్ని అణచాలని చూస్తే అది వారి రాజకీయ భవిష్యత్తుకే ప్రమాదం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఖాళీ పోస్టులపై వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో నరేష్‌తో పాటు అన్నెపు హరిబాబు, మల్లెబోయిన మహేష్ ఉన్నారు.

**చింతపల్లి :** అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఉద్యమాలను ఆపలేరని చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభలో భాగంగా అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల నిరసన కార్యక్రమం సందర్భంగా నేడు చింతపల్లి పోలీసులు బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘ విద్యార్థి యువజన సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు మా ఉద్యమాలు మరింత ఉధృతంగా నిర్వహిస్తామని తెలియజేస్తున్నాము, మీరు ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నల్ల .శంకర్, వందనపు. ఆంజనేయులు, ఉప్పల యాదయ్య ,మైనార్టీ నాయకులు కాలేథ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఆరెకంటి .మురళి మాదిగ ,బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు సీమర్ల .శ్రీను యాదవ్ ,ఆరెకంటి పృధ్వీరాజ్ ,రాశిక శ్రీశైలం, మాసాని .పవన్ తదితరులు ఉన్నారు.

4హెచ్ఎన్ఆర్ 2 పోలీస్టేషన్‌లో నినాదాలు చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

**హుజూర్‌నగర్‌రూరల్ :** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు అన్నారు. డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ,నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో చేపట్టిన పిలుపు మేరకు ఉద్యోగాల సాధన కోసం హలో నిరుద్యోగి సెక్రటేరియట్ ఛలో ముట్టడి కార్యక్రమానికి వెళ్లనీయకుండా స్థానిక పోలీసులు డివైఎఫ్ఐ నాయకులను శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సందర్భం గా వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను, నిరుద్యోగ హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలన్నారు.యూత్ డిక్లరేషన్‌ను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి నెలకు రూ.4వేలు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు.అరెస్టు అయిన వారిలో డివైఎఫ్ఐ నాయకులు గొబ్బి రాము, ఇందిరాల నరేష్, రామాల అనిల్, నక్కినబోయిన శంకర్, సాయి పాల్గొన్నారు.

# డ్రైనేజీ లేక సిసి రోడ్డు పైనే నిలిచిన వర్షపు నీరు

అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో మర్రిగడ్డ గ్రామపంచాయతీ వాటర్ ప్లాంట్ నుంచి ధర్మారం మెయిన్ రోడ్డు వరకు ఉన్న కాలనీకి డ్రైనేజీ లేక వర్షాలు కురిసినప్పుడల్లా సీసీ రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తుందని కాలనీ మొత్తం జలమయమై పల్లపు ప్రాంతంలో నీరు పారుదల లేక నిలిచిపోవడంతో కుంటగా తయారవుతుందని కాలనీకి చెందిన బండి యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ లేకపోవడం వల్ల ఇండ్లలో వాడుకునే నీరు కూడా వచ్చి సిసి రోడ్డుపైనే పారుతుందన్నారు. నీరు నిలిచిపోవడంతో మురుగు నీరుగా మారి కంపు వాసన కొడుతుందని దీనివల్ల దోమలు, ఈగలు బెడద ఎక్కువైతుందని అన్నారు. దోమలు, ఈగల వల్ల సీజనల్ వ్యాధులు, డయేరియా మరియు మలేరియా లాంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కనుక వ్యాధుల నుండి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః బీబీనగర్ పట్టణానికి చెందిన ఎర్రోళ్ల కృష్ణ ఇటీవల మృతి చెందారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,పిట్టల శ్రీనివాస్, బంటు నరసింహ,నిమ్మల శ్రీనివాస్,పిట్టల మల్లేష్,గంగాదేవి కృష్ణ,గుండెగళ్ల రాజయ్య, కుశంగల గణేష్,సురేష్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి నూతన సన్నిదానం నిర్మాణానికి

# లక్ష విరాళం అందజేసిన బొక్క జైపాల్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని పడమటిసోమారం గ్రామంలో శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వామి నూతన సన్నిదానం నిర్మాణానికి తన వంతు సహాయంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి 1లక్ష రూపాయల విరాళం శుక్రవారం అయ్యప్ప ఆలయ కమిటి సభ్యులకు అంద జేశారు.ఈ కార్యక్రమంలో వాకిటి అంజిరెడ్డి,భువనగిరి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ తలబోయిన జంగయ్య యాదవ్,బీఆర్ఎసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,ఎర్రబోతు భాస్కర్,వాకిటి ఉపేందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,మల్లారెడ్డి,బిక్షపతి,బలరాం పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సామాగ్రిని ముందే సిద్ధం చేసుకోవాలి



## రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో**

రానున్న ఖరీఫ్ సీజన్‌లో దాన్యం కొనుగోలుకు కావలసిన సామగ్రి కై ముందు నుండే సిద్ధం కావాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శుక్రవారం అయన తన చాంబర్లో ఖరీఫ్-2025 సీజన్‌కు ఆయా వ్యవసాయ మార్కెట్ యార్డులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన సౌకర్యాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నల్గొండ జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉండగా, ఇటీవల జిల్లా యంత్రాంగం రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులకు మొబైల్ గ్రైన్ డ్రయ్యర్లు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అలాంటి మొబైల్ గ్రైన్ డ్రయ్యర్లను అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. రబీలో 2000 మెట్రిక్ టన్నులకు మించి ధాన్యం వచ్చిన 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్‌లను ఏర్పాటు చేసే విషయం, తూకం, తేమ కొలిచే యంత్రాలకు మరమ్మతు చేయించి సిద్ధంగా ఉంచుకోవడం, అలాగే ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మరిన్ని టార్పాలిన్లను ఇచ్చే విషయం సమావేశంలో చర్చించారు. మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకురాలు ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యానాయక్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ

## - రచ్చ శ్రీనివాస్ రెడ్డి

**భువనగిరి జిల్లా బ్యూరో**

భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ రోడ్‌లోని బ్రిడ్జి, ఆర్.కె. హాస్పిటల్ ముందు రోడ్డుపై గత కొంతకాలంగా గుంతల మయంగా మారిన క్రమంలో గత నెల రోజుల క్రితం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ రోడ్డును పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపిస్తానని చెప్పి ఇంతకాలం గడుస్తున్నా దానిని పట్టించుకోకపోగా నిత్యం బైక్ లపై వెళ్తున్నవారు ఎంతోమంది పడి గాయాల పాలు అవుతున్నందు వలన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక వార్డులకు సంబంధించిన నాయకులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ కాజా అజముద్దీన్ తో కలిసి సిమెంట్ కంకరతో గుంతలు మూసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం పట్టణ యూత్ అధ్యక్షులు పెంట నితీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం గడుస్తున్న భువనగిరి శాసనసభ్యులకు ఇలాంటి ముఖ్యమైన పనులను చేయడం మానేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన పనులకు మళ్లీ కొబ్బరికాయలు కొడుతూ తిరగడమే సరిపోతుందని విమర్శించడం జరిగింది. ఇకనైనా భువనగిరి నియోజకవర్గ



ప్రజలకు ఎక్కువ ఇబ్బందులకు గురి అవుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని లేని పక్షంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో మునుముందు ఇలాంటి కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఎం.డి.ముజీబ్,రామకృష్ణ, వేముల కృష్ణ,మనీష్, పోకలశివ,సైదులు,బురాన్,శ్రవణ్, విక్రాంత్, వసీమ, వినోద్, రొయ్యల పవన్, అమిర్, యువజన నాయకులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరము అందుబాటులో ఉండాలి

## డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్.కళ్యాణ్ చక్రవర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. కళ్యాణ్ చక్రవర్తి చింతపల్లి ప్రభుత్వ దావకానను ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి,ఐపి .ముందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు 100 రోజుల

### టిబి ముక్త్ భారత్ పై కార్యాచరణ

టి.బి.క్యాంపులను గ్రామాల వారిగా నిర్వహించి టిబి అనుమానితులకు తెమడా పరీక్షలు, ఎక్స్‌రే చేయించాలని సూచించారు. గ్రామాలలో గర్భిణీ స్త్రీ లకు, పిల్లలకు అందిస్తున్న సేవలను ఆశ డే మీటింగ్ లో ఆశలను, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి లను సబ్సెంటర్ వారీగా రివ్యూ చేసారు.సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని,అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి పి హెచ్‌సి వైద్యులు డా.శ్రీదేవి, డా .ఇక్బాల్, పీహెచ్‌సి సిబ్బంది, సూపర్‌వైజర్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం ఆశాలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆశా మీటింగ్ నిర్వహించి మీటింగ్లో క్రింది విషయాలను చర్చించారు. ఎంసిహెచ్ ప్రోగ్రాం పై అవగాహన సదస్సు, టిబి ముఖ్త్ భారత్ పై కార్యాచరణ, సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించి దోమ కుట్టకుండా, పుట్టకుండా చేపట్టాల్సిన కార్యక్రమంలో పై అవగాహన కల్పించారు.

# పలు పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలను, వాసవి కాలేజీలో గల సోషల్ వెల్ఫేర్ పాఠశాలను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సందర్శించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాల పై 13 అంశాలు గల ప్రశ్నావళితో ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది సొంత బిల్డింగు, టాయిలెట్స్ సౌకర్యం, విద్యార్థులు పడుకోవడానికి బెడ్స్, విద్యార్థుల సంఖ్య వారికి అందుతున్న మెనూ తదితర అంశాలపై ప్రిన్సిపల్స్ ని అడిగి తెలుసుకున్నారు వారి వెంట మండల విద్యాధికారి లావూరిబాలు నాయక్, ప్రిన్సిపల్ ఉమాదేవి, కృష్ణా నాయక్ పాల్గొన్నారు

# యాదగిరి నర్సన్న సేవలో సుప్రీంకోర్టు జడ్జీ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సుప్రీంకోర్టు జడ్జీ జస్టిస్ సూర్యకాంత్ ముందుగా ఆయన కొండపైకి చేరుకోగానే ఆలయ ఈవో సీనియర్ ఐఏఎస్ అధికారి ఎస్ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆయనకు పూల మొక్కతో స్వాతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన పోలీసు గౌరవ వందనాన్ని సుప్రీంకోర్టు జడ్జి స్వీకరించారు. వీరికి ఎస్. వెంకట్రావ్ ఐఏఎస్ వీరి ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు చేశారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికినారు. వేద పండితులు వేదాశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ ఈవో స్వామి వారి చిత్రపటం,లడ్డు ప్రసాదం అందజేసినారు.

# అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 12,15,624.